## పదేళ్లు వెనక్కి పోయాం

**నారాయణపూర్ గ్రామ యువకుడు శివారెడ్డి**


శివారెడ్డి

బచ్చన్నపేట, డిసెంబర్ 3 : తెలంగాణ యువత అభివృద్ధిని వదిలేసి పదేళ్లు వెనక్కి పోయే కాంగ్రెస్ పార్టీని ఎంచుకుందని నారాయణపూర్ గ్రా మానికి చెందిన గంగం శివారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన అసెంబ్లీ ఎ న్నికల ఫలితాలపై స్పందించారు. తెలంగాణలో మంత్రి కేటీఆర్ చేసిన ఐటీ అభివృద్ధిని చూసైనా యువత బీఆర్‌ఎస్‌ను ఆదరించలేదన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి యువత ఎంతో భవిష్యత్‌ను కోల్పోయిందన్నారు. ఇది బీఆర్‌ఎస్ ఓటమి కాదని, యావత్ తెలంగాణ యువత ఓటమి అని అన్నారు. పల్లెల్లో అన్ని పథకాలు అనుభవించిన రైతన్నలు, ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆదరించలేదని, హైదరాబాద్‌లోని ప్రజలు నియ్యత్‌తో ఓట్లు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించుకున్నారని తెలిపారు. కేటీఆర్ హయాంలోనే యువత ముందుకెళ్లారని, రాబోయే రోజుల్లో కూడా మళ్లీ బీఆర్‌ఎస్ పాలనే అన్ని వర్గాలు కోరుకుంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.


శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు

## అమరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : తెలంగాణ మలి దశ ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి 14వ వర్ధంతి ఆదివారం జనగామ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు దిగోజు నర్సింహాచారి, నారోజు రామేశ్వరాచారి, సాంబయ్య, సిద్ధిరాములు, చక్రపాణి, రాజు, మల్లికార్జున్, నవీన్, కృష్ణ, సంతోశ్, రమేశ్, నర్సింహ, శంకర్ పాల్గొన్నారు.

## మేడారంలో పూజలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొంది మంత్రి కావాలని ఆదివారం అన్నవరం పుణ్యక్షేత్రంతోపాటు మేడారం సమ్మక్క, సారలమ్మ వన దేవతలకు పూజలు చేశారు. జనగామ బీఆర్‌ఎస్ నాయకుడు రాంమనోహర్‌తోపాటు సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోశ్‌నాయక్ వేర్వేరుగా దర్శించుకున్నారు. తమ ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

బచ్చన్నపేట, డిసెంబర్ 3 : మండలంలోని చిన్నరామన్‌చర్ల వడ్డెరకాలనీలో మృతి చెందిన ఐలమ్మ కుటుంబాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ ఎండీ ఖలీల్‌ఆజాం సందర్శించి సంతాపం ప్రకటించారు. అనంతరం వారి కుటుంబానికి 50కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజు, యాదగిరి, మల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఓట్ల లెక్కింపు

- **జనగామ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో రెండు కైవసం చేసుకున్న బీఆర్‌ఎస్**
- **జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి విజయం**



కౌంటింగ్ హాల్ వద్ద కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 3 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం జనగామ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును పెంబర్తి వీబీఐటీ కళాశాలలో జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య నేతృత్వంలో అధికారులు పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ ఉదయం 8గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్‌లతో ప్రారంభించారు. ఉదయం 8.30గంటల నుంచి ఈవీఎం బాక్సుల్లో ఉన్న ఫలితాలను రౌండ్ల వారీగా లెక్కించారు. జనగామ ఫలితా ల వెల్లడిలో మొత్తం 20రౌండ్లు ఉండగా, మొదటి రౌండ్ నుంచి 19వ రౌండ్ వరకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై 15,783 ఓట్ల ఆధిక్యాన్ని కనబరిచారు. కేవలం 20వ రౌండ్‌లో మాత్రమే కొమ్మూరి 435ఓట్ల ఆధిక్యాన్ని ప్రదర్శించారు. చివరగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లానే విజయం వరించింది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి, తన సమీప కాం గ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు మధ్య ప్రతి రౌండ్‌కు నువ్వా నేనా అన్నట్లు ఓట్ల ఆధిక్యాన్ని కనబరిచారు. ఆఖరికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఘన విజయం సాధించారు. పాలకుర్తిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై తొలి నుంచి తన సమీప అభ్యర్థి హనుమాండ్ల యశస్వినీరెడ్డి ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఫలితాల వెల్లడిలో ప్రతి రౌండ్ ఉత్కంఠగా సాగింది. తాము అనుకున్న మెజార్టీ వచ్చి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తామా..? లేదా అని అభ్యర్థులు టెన్షన్‌కు గురయ్యారు.

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు..

పెంబర్తి వీబీఐటీ కళాశాల ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పటిష్టమైన మూడంచల భద్రతా వ్యవస్థను పోలీసులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులతోపాటు వారి ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది, మీడియాను వారిని ఎవరిని కూడా లెక్కింపు కేంద్రంలోకి సెల్‌ఫోన్లను తీసుకుపోనివ్వలేదు. మీడియా వారికి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి అక్కడ డిజిటల్ లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ప్రతి రౌండ్‌లో వెలువడిన ఫలితాలను మైక్ ద్వారా అనౌన్స్‌మెంట్ చేస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. ఎమ్మెల్యే అభ్యర్థులు, ఏజెంట్లు, ఎన్నికల సిబ్బం ది, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులు, మీడియా, ఇతర సిబ్బంది అందరికి ఉదయం టిఫిన్‌తోపాటు మధ్యాహ్నం లంచ్‌ను లెక్కింపు కేంద్రంలోనే ఏర్పాటు చేశారు.

## ‘పల్లా’ గెలుపుపై బీఆర్‌ఎస్ శ్రేణుల హర్షం

**స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్న పార్టీ శ్రేణులు**


తరిగొప్పుల : సంబురాలు జరుపుకుంటున్న నేతలు

బచ్చన్నపేట, డిసెంబర్ 3 : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపుపై మండల జాగృతి మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ పదేళ్లు బీఆర్‌ఎస్‌కు అధికారం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జనగామ నియోజకవర్గ ప్రజలు మాత్రం పని చేసే దమ్మున్న లీడర్‌ను అసెంబ్లీకి పంపిస్తున్నారని అన్నారు. మండలంలోని వీఎస్సార్.నగర్‌లో గ్రామశాఖ అధ్యక్షులు, నక్కపిట్టల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాలియ చిట్టిబాబు, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మురళి, బచ్చన్నపేటలో సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పూర్ణచందర్, కాశీపతి, గుర్రపు బాలరాజు, జిల్లా సందీప్, సందీప్, షబ్బీ ర్, ఉపేందర్‌రెడ్డి, బాబుగౌడ్, పడిగెల కరుణాకర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, స్వామి, యాదగిరి, సిద్ధు లు, నరేందర్, వినోద్, పుల్లయ్య, కిరణ్, సతీ శ్, దస్తగిరి, జావీద్, విజయభాస్కర్, బాల్‌రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్ పాల్గొనారు. ఆలింపూర్‌లో సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు దండ్యాల కరుణాకర్‌రెడ్డి, దాసారం శ్రీనివాస్, తొగిటె బాల్‌రెడ్డి, యాదిరెడ్డి, తిరుపతిరెడ్డిలతో కలిసి పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు బాలయ్య, సత్యనారాయ ణ, నర్సిములు, బాలరాజు, చంద్రమౌళి, భిక్షపతి, బాలకృష్ణ, భరత్, రవి, మల్లేశ్, విద్యాసాగర్, గోపి, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహేందర్, సిద్ధులు, అంబదాసు, మల్లేశ్, మార్కండేయ పాల్గొన్నారు.

**తరిగొప్పులలో..**

తరిగొప్పుల : పల్లా గెలుపొందడంపై అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చౌరస్తాలో పటాకులు కాల్చి స్వీట్లు పంచారు.


నర్మెట : హన్మంతాపూర్‌లో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## బీఆర్‌ఎస్ సంబురాలు


నర్మెట, డిసెంబర్ 3 : జనగామ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందడంతో మండల కేంద్రంతోపాటు హన్మంతాపూర్, వెల్దండ, గండిరామవరం, అమ్మాపురం, మల్కపేట, బొమ్మకూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, సర్పంచ్ పగడాల విజయానర్సయ్య, ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నర్ర వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి, కొన్నె చంద్రయ్య, నరహరి, రవి, సుధాకర్ పాల్గొన్నారు.

**చిల్పూరు మండలంలో..**

చిల్పూరు : కడియం శ్రీహరి గెలువడంతో పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వీట్లు పంచి. పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండల అధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, మాజీ ఎంపీపీ జగన్మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, మార్కెట్ డైరెక్టర్లు చల్లారపు శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాజన్‌బాబు, దేవస్థానం డైరెక్టర్ కుంచాల సంపత్‌రాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, హరిబాబు, చిన్నపెండ్యాల బీఆర్‌ఎస్ నాయకులు, స్టేషన్‌ఘన్‌పూర్ జాతీయ చేనేత ఇన్‌చార్జి గజ్జెల దామోదర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు టీ జగన్నాథం పాల్గొన్నారు.

**లింగాలఘనపురంలో..**

లింగాలఘనపురం : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలువడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచుకుని, గులాబీ రంగులు జల్లుకుని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, నాయకులు మల్గ శ్రీశైలం, చిట్ల భూపాల్‌రెడ్డి, వంగ నాగరాజు, గుర్రం బాలరాజుగౌడ్, కూకట్ల మల్లయ్య, కత్తుల శ్రీనివాస్‌రెడ్డి, మూర్పు శ్రీనివాస్‌రెడ్డి, కారంపురి చంద్రయ్య, ఏదునూరి వీరన్న, కేమిడి యాదగిరి, చౌదరపెల్లి విజయభాస్కర్, బండ చంద్రమౌళి, దుంబాల భాస్కర్‌రెడ్డి, దూసరి సోంనర్సయ్య, వేముల కృష్ణారెడ్డి, కే గంగాధర్ పాల్గొన్నారు.


లింగాలఘనపురం : నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

# ఇద్దరూ డాక్టర్లే..

- **మహబూబాబాద్ నుంచి మురళీనాయక్**
- **డోర్నకల్ నుంచి రామచంద్రునాయక్**


మహబూబాబాద్‌లో ఓట్లను కౌంటింగ్ చేస్తున్న సిబ్బంది

మహబూబాబాద్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు డాక్టర్ మురళీనాయక్, డాక్టర్ రామచంద్రునాయక్ విజ యం సాధించారు. వీరిద్దరూ డాక్టర్లే కావడం విశేషం. వైద్యవృత్తి చేస్తూనే రాజకీయంలోకి అడుగుపెట్టారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి డాక్టర్ రామచంద్రనాయక్‌కు సూర్యాపేట జిల్లా కేంద్రంలో దవాఖాన ఉన్న ది. రాజకీయాలపై ఆసక్తి ఉండడంతో 2014లో టీడీపీలో చేరారు. అదే ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా డోర్నకల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణ వచ్చిన తర్వాత మారిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మళ్లీ 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున డోర్నకల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలుపొందారు. మహబూబాబాద్ నియోజకవర్గ నుంచి పోటీ చేసిన డాక్టర్ మురళీనాయక్ గత ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడ్డారు. 2014 నుంచి 2020 వరకు మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ మురళీనాయక్ భార్య ఉమా పనిచేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీనుంచి టికెట్ దక్కించుకొని విజయం సాధించారు. మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చెందిన ఇద్దరు డాక్టర్లు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. రామచంద్రునాయక్ తరపున స్టార్ క్యాంపెయినర్‌గా మరిపెడలో రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రచారం చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మురళీనాయక్‌కు మాత్రం స్టార్ క్యాంపెయినర్ ప్రచారం చేయకపోయినా 50వేల పైచిలుకు మెజార్టీ సాధించారు. డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు 50వేల పైచిలుకు తేడాతో విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకుంటున్నాయి.